డిఫరెంట్‌ పర్‌ఫ్యూమ్స్‌!

సిరిసిల్లటౌన్‌ : సుగంధ సౌందర్య సాధనాల వినియోగం రోజురోజుకూ పెరుగుతోంది. వివిధ రకాల బ్రాండెడ్‌ పర్‌ఫ్యూమ్స్‌, డియోడరెంట్లు మార్కెట్లలో వెలుస్తున్నాయి. అన్ని వర్గాల వారు సుగంధ ద్రవ్యాల వైపు మక్కువ చూపడంతో కిరాణా షాపు నుంచి నుంచి మార్ట్‌ల వరకు వీటిని విక్రయిస్తున్నారు. వినియోగదారులు వీటిని వినియోగిస్తూ పదిమందిలో ప్రత్యేకతను చాటుతున్నారు. దేశీయ, విదేశీయ పర్‌ఫ్యూమ్స్‌కు పెరుగుతున్న ఆదరణపై సండేస్పెషల్‌ స్టోరీ మీకోసం..



సండే స్పెషల్‌

- మార్కెట్‌లో పలు రకాల బ్రాండ్లు లభ్యం
- ఖర్చుకు వెనుకాడకుండా కొనేందుకు మక్కువ
- మార్కెట్లో విరివిగా లభ్యత

పరిమళాలు గుబాళింపు..

ఫంక్షన్లు, పండుగల రోజుల్లో వినియోగించే అత్తర్లు, సెంట్లు, పర్‌ఫ్యూమ్స్‌ ఇప్పుడు అన్ని రోజుల్లోనూ గుబాళిస్తున్నాయి. కళాశాలల విద్యార్థులు, యువత, ఉద్యోగులు అన్నివర్గాల వారు సుగంధ పరిమళాలపై మక్కువ చూపుతున్నారు. వీటికోసం ఎంత ఖర్చుకైనా వెనుకాడడం లేదు. వివిధ బ్రాండెడ్‌ కంపెనీలు ఆకట్టుకునే విధంగా యాడ్స్‌ రూపొందిస్తుండటంతో యువత వాటితో ప్రభావితం అవుతున్నాయి. సిరిసిల్ల పట్టణంలో దేశీయ సెంట్లు, అత్తర్లు, సంప్రదాయ సుగంధ ద్రవ్యాలతో పాటు అంతర్జాతీయ బ్రాండ్ల పర్‌ఫ్యూంలు, బాడీ స్ప్రేలు లభిస్తున్నాయి.

దేశీయ ఉత్పత్తులకూ..క్రేజ్‌..

శుభకార్యాలు, దైవకార్యాల్లో సుగంధ పరిమళాలను వినియోగించడం పరిపాటే. ఈ క్రమంలోనే సెంట్లు, అత్తర్లు వాడటం దేశ ప్రజల్లో ఆనవాయితీగా ఉంది. ముస్లింలు అత్తర్లను తప్పక వినియోగిస్తారు. హిందువులు గంధంతో పాటు దేశీయంగా తయారైన వివిధ రకాల సెంట్లు వాడుతారు. ప్రస్తుత ట్రెండ్‌కు తగ్గట్టు దేశీయ సెంట్లు, అత్తర్లలో భాకర్‌, ఫంటాసియా, జాస్మిన్‌, పాయిజన్‌, మ్యాక్సీ, హోప్‌, బ్రూట్‌, ముష్క్‌, ధానా, ఫిర్దోజ్‌, జిల్‌, మ్యాగ్నెట్‌, రోజ్‌, గులాబ్‌, సాండల్‌ తదితర రకాలున్నాయి. రూ.60 మొదలకొని రూ.1000 వరకు ధరల్లో దొరుకుతున్నాయి.

బ్రాండెడ్‌ పర్‌ఫ్యూమ్స్‌..డియోడరెంట్లు..

యువతీ, యువకులను ఆకట్టుకునేందుకు కంపెనీలు పోటీ పడుతున్నాయి. ప్రస్తుతం పట్టణంలో ప్రఖ్యాత అంతర్జాతీయ బ్రాండ్లు లభిస్తున్నాయి. గుడ్‌మార్నింగ్‌, సీక్రెట్‌, డైపాగ్‌, యాడ్‌లీ, వైల్డ్‌ స్టోన్‌, జాజ్‌, స్వీట్‌హార్ట్‌, స్ప్రెకర్‌, సంతూర్‌, ఎనర్జీ, థౌజెండ్‌, కేఎస్‌, పార్క్‌ ఎవెన్యూ, ఆక్సీ లెజెండర్‌, డెనీవర్‌, ఓజోన్‌, సెయింట్‌ జోన్‌, డీవోచ్‌, ఆర్‌సీ, అడిదాస్‌, రీబాక్‌, పోలో, పింక్‌, బెర్రీ, ఎక్సా, ఈవా పలు రకరకాల మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి. ఫ్లేవర్‌ను బట్టి రూ.150 నుంచి రూ.2వేల వరకు ఉంటాయి. ఒక్కో కంపెనీ అనేక రకాల ఫ్లేవర్లను విడుదల చేస్తోంది.

రెగ్యులర్‌గా వాడుతా...



నేను బయటకి వెళ్లేటప్పుడు రెగ్యులర్‌గా స్ప్రే చేసుకుంటా. రోజంతా ఫ్రెష్‌గా ఉంటుంది. ముఖ్యంగా పెళ్లిళ్ల సమయంలో తప్పనిసరిగా వాడుతా. కేవలం సువాసనలకే కాకుండా మరింత గౌరవం కోసం వాడుతున్నారు.

– పి. వంశీ, విద్యార్థి

గిరాకీ పెరిగింది..



పెర్‌ఫ్యూమ్స్‌ను యువత ఎక్కువగా వినియోగిస్తున్నారు. మహిళల కోసం ప్రత్యేకంగా పెర్‌ఫ్యూమ్స్‌, డియోడరెంట్లు వస్తున్నాయి. వేసవి కావడంతో వినియోగం పెరిగింది. దేశీయంగా తయారయ్యే సెంట్లు కూడా అమ్ముడుపోతున్నాయి.

– సతీశ్‌, సూపర్‌మార్ట్‌ నిర్వాహకుడు

క్లుప్తంగా

యువకుల్లో భక్తిభావం పెంపొందుతుంది

కోనరావుపేట: గ్రామీణ ప్రాంతాల్లోని యువకుల్లో భక్తి భావం పెంపొందుతుందని జెడ్పీ చైర్‌పర్సన్‌ న్యాలకొండ అరుణ అన్నారు. మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్వీ నాయకుడు గంగసాని రమణారెడ్డి ఇంట్లో జరిగిన హనుమాన్‌ పూజా కార్యక్రమంలో శనివారం పాల్గొన్నారు. అనంతరం మాలధారణ చేసిన భక్తులకు అన్నదానం చేశారు. సర్పంచులు పోకల రేఖ, మంతెన సంతోష్‌, ఎంపీడీవో రామకృష్ణ, నాయకులు రాఘవరెడ్డి, సంతోష్‌, రమేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



మాట్లాడుతున్న ఎంపీపీ వేణుగోపాల్‌

బోయినపల్లి: పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్‌ పేర్కొన్నారు. ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో పోషన్‌ అభియాన్‌ను నిర్వహించారు. అనంతరం గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. వైస్‌ఎంపీపీ నాగయ్య, సర్పంచు గుంటి లతశ్రీ, డీడబ్ల్యూఓ లక్ష్మీరాజం, వేములవాడ సీడీపీఓ ఎల్లయ్య, ఏసీడీపీఓ సుచరిత, బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు కొండయ్య, ఐసీడీఎస్‌ సూపర్‌వైజర్లు నిర్మల పాల్గొన్నారు.

చెక్కపల్లిలో..

వేములవాడ రూరల్‌: మండలంలోని చెక్కపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్‌ అభియాన్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో ఐసీడీఎస్‌ సూపర్‌వైజర్‌ నిర్మలాదేవి, ఐసీడీఎస్‌ సీడీపీవో ఎల్లయ్య, సర్పంచ్‌ జైపాల్‌రెడ్డి, మార్కెట్‌ కమిటీ వైస్‌ చైర్మన్‌ వెలుమ బాల్‌రెడ్డి, ఎంపీటీసీ నర్సవ్వ, పంచాయతీ సెక్రెటరీ చందన, అంగన్‌వాటీ టీచర్లు అంజలి, పద్మ, సులోచన తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులు చేసుకోవాలి

ఎల్లారెడ్డిపేట (సిరిసిల్ల): మండలంలోని దుమాల గిరిజన గురుకులం బాలికల ఆశ్రమ పాఠశాలలో ప్రవేశాలకోసం అర్హులైన విద్యార్థులు ఈనెల 20వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్‌ రామరావు శనివారం ఒక ప్రకటనలో కోరారు. 6, 7, 9వ తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. మే 7న అర్హత పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు.

13 మందికి కంటి ఆపరేషన్లు

వేములవాడ అర్బన్‌: వేములవాడ ఏరియా ఆస్పత్రిలో శనివారం ఒక్కరోజే 13 కంటి ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించినట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్‌ డాక్టర్‌ రేగులపాటి మహేశ్‌రావు తెలిపారు. కంటి పరీక్షలు నిర్వహించి, ఆపరేషన్లు ఉచితంగా చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు అనిల్‌ కుమార్‌, రత్నమాల, నర్సింగం, రాజేందర్‌, తదితరులు ఉన్నారు.

వైభవంగా బ్రహ్మోత్సవాలు

గంభీరావుపేట: మండలకేంద్రంలోని శ్రీ సీతారామస్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా శనివారం హోమం, బలిహరణం, సదస్సు, బ్రహ్మణాశీర్వాదం నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు.

గరుడ వాహనంపై ఊరేగింపు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని నారాయణపూర్‌లోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి ఉత్సవ విగ్రహాలను గరుడ వాహనంపై గ్రామ పుర వీధుల గుండా ఊరేగించారు. బ్రహ్మోత్సవాల్లో చివరి ఘట్టమైన పెద్దరథం ఊరేగింపుకు ఆలయకమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.పెద్దరథం ఊరేగింపుతో 7రోజుల బ్రహ్మోత్సవాలు ముగిసినట్లుగా పండితులు ప్రకటిస్తారు. ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రాచీన కళలను ఆదరించాలి

కోనరావుపేట: అంతరించిపోతున్న ప్రాచీన కళలను ఆదరించాలని ఎస్సై రమాకాంత్‌ అన్నారు. మండలంలోని కనగర్తిలో శ్రీవేణుగోపాల స్వామి కళామండలి ఆధ్వర్యంలో చిరుతల రామాయణం నాటక ప్రదర్శనను శని వారం రాత్రి ప్రారంభించారు. సర్పంచ్‌ అనుపాటి భారతి, ఎంపీటీసీ లింగంపెల్లి లక్ష్మి, కళామండలి చైర్మన్‌ భూంరెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

అక్కపల్లిలో 'బలగం' సినిమా ప్రదర్శన



ఎల్లారెడ్డిపేట (సిరిసిల్ల): మండలంలోని అక్కపల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో శనివారం రాత్రి బలగం సినిమాను ప్రదర్శించారు. సినిమాను చూసేందుకు గ్రామస్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. సినిమాలో బంధాలు, బంధుత్వాలు, నేటి సమాజంలో మారుతున్న పరిస్థితులలను కళ్లకు కట్టినట్లు చూపించారని వారి అనుభవాలను గుర్తు చేసుకున్నారు.

వాటర్‌ కూలర్‌ వితరణ

వేములవాడ అర్బన్‌: వేములవాడ మండలం అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2003 పూర్వ విద్యార్థి చిలుముల జయవర్ధన్‌ కళాశాలకు రూ.50 వేల విలువగల వాటర్‌ కూలర్‌ను శనివారం అందజేశారు. మారుపాక సర్పంచ్‌ చెన్నమనేని స్వయంప్రభ, కళాశాల ప్రిన్సిపాల్‌ వడ్లూరి శ్రీనివాస్‌, వైస్‌ ప్రిన్సిపాల్‌ శ్రీనివాస్‌, అధ్యాపకులు వెంకటేశ్వర్లు, మల్లారెడ్డి తదితరులున్నారు.

నిధులు కేటాయించాలి

చందుర్తి : మండల కేంద్రంలోని కర్దం కుంటలో కల్లం ఏర్పాటుకు కావాల్సిన నిధులను చందుర్తి సింగిల్‌ విండో నుంచి ఖర్చుపెట్టాలని కోరుతూ చందుర్తి సింగిల్‌ విండో అధ్యక్షుడు తిప్పని శ్రీనివాస్‌కు మండల రైతు సంక్షేమ సంఘం అధ్యక్షులు, మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య ఆధ్వర్యంలో శనివారం వినతిపత్రం అందజేశారు. సెస్‌ డైరెక్టర్‌ పొన్నాల శ్రీనివాస్‌రావు, నాయకులు తదితరులున్నారు.

విద్యుత్‌ సమస్యల పరిష్కారానికి కృషి

ఇల్లంతకుంట: విద్యుత్‌ సమస్యలను పరిష్కారమే సెస్‌ లక్ష్యమని సెస్‌ డైరెక్టర్‌ మల్లుగారి రవీందర్‌ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ట్రాన్స్‌ఫార్మర్‌ ఏర్పాటుకు భూమిపూజ చేశారు. సర్పంచ్‌ భాగ్యలక్ష్మి, ఉపసర్పంచ్‌ సాదుల్‌, ఏఈ హారిక, తదితరులున్నారు.

ఆరోగ్య తెలంగాణే లక్ష్యం

ఎల్లారెడ్డిపేట : ఆరోగ్య తెలంగాణే ప్రభుత్వ లక్ష్యమని మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మామిండ్ల తిరుపతి బాబు, సర్పంచ్‌ కోల అంజమ్మ అన్నారు. వెంకటాపూర్‌లో పలువురికి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కులను శనివారం పంపిణీ చేశారు. గ్రామశాఖ అధ్యక్షుడు చాకలి దేవయ్య, నాయకులు పులి రమేశ్‌, వెంకటలక్ష్మి, దేవవ్వ, రాజయ్య, రాజేందర్‌ ,శ్రీనివాస్‌, బాలు, కొమురయ్య పాల్గొన్నారు.

సన్మానం

ముస్తాబాద్‌ : జాతీయస్థాయిలో మహిళా స్నేహపూర్వక అవార్డును సాధించిన మోహినికుంట సర్పంచ్‌ కల్వకుంట్ల వనజను ఎంపీడీవో రమాదేవి, అధికారులు, బీఆర్‌ఎస్‌వీ నాయకులు శనివారం సన్మానించారు. బీఆర్‌ఎస్‌వీ మండల అధ్యక్షుడు నవాజ్‌, నాయకులు ప్రశాంత్‌, భరత్‌, బాలయ్య, ఎంపీవో ఆరీఫ్‌, ఏపీఎమ్‌ ఆనంద్‌, టీపీ రమేశ్‌ తదితరులు పాల్గొన్నారు.

కిక్‌ బాక్సింగ్‌లో రాణించాలి

- మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ జిందం కళ



బహుమతులు అందిస్తున్న చైర్‌పర్సన్‌ తదితరులు

సిరిసిల్లటౌన్‌: అన్ని క్రీడల్లో ముందుంటున్న సిరిసిల్ల విద్యార్థులు కిక్‌బాక్సింగ్‌లో కూడా రాణించాలని మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ జిందం కళ అన్నారు. శనివారం 36వ వార్డులోని ఓ ఫంక్షన్‌ హాలులో జరిగిన జిల్లా స్థాయి కిక్‌బాక్సింగ్‌–2023 పోటీలను ప్రారంభించి మాట్లాడారు. మార్షల్‌ ఆర్ట్స్‌లో జాతీయస్థాయిలో సిరిసిల్ల పేరును నిలబెట్టారని విద్యార్థుల ను ఉద్దేశించి మాట్లాడారు. జిల్లాలో అన్ని క్రీడలకు ప్రాధాన్యం ఇస్తూ మంత్రి కేటీఆర్‌ మినీ స్టేడియం, వాలీబాల్‌ అసోసియేషన్‌ ఏర్పాటు చేశారన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు, మెడల్స్‌ అందించారు. కౌన్సిలర్‌ కల్లూరి రాజు, కిక్‌ బాక్సింగ్‌ అసోసియేషన్‌ జిల్లా అధ్యక్షుడు వినోద్‌, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌ పాల్గొన్నారు.

'పది' పరీక్షలకు ఏర్పాట్లు



హాల్‌టికెట్‌ నెంబర్లు వేస్తున్న ఇన్విజిలేటర్లు

సిరిసిల్ల ఎడ్యుకేషన్‌ : జిల్లాలో ఈనెల 3 నుంచి జరగనున్న పదో తరగతి పరీక్షలకు జిల్లా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. శనివారం పలు కేంద్రాల్లో పరీక్ష కేంద్రాల్లో విద్యార్థుల హాల్‌టికెట్‌ నంబర్లను వేశారు. వసతి, సౌకర్యాలపై జిల్లా విద్యాధికారి రమేశ్‌ పర్యవేక్షించారు. జిల్లాలో 36 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా ప్రతి కేంద్రానికి చీఫ్‌ సూపరింటెండెంట్‌, డిపార్ట్‌మెంటల్‌ ఆఫీసర్‌ను కేటాయించారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు మంత్రి కేటీఆర్‌ చొరవతో గిఫ్ట్‌ ఏ స్మైల్‌ కింద విద్యార్థులకు ప్యాడ్స్‌, పెన్నులను అందించారు.

పరీక్షా కేంద్రాలకు గంట ముందుగానే చేరుకోవాలి

చందుర్తి : ఈనెల 3 నుంచి జరిగే పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు పరీక్షా కేంద్రం చీఫ్‌ సూపరింటెండెంట్‌ అంబటి శంకర్‌ తెలిపారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు ఇన్విజిలేటర్స్‌తో సమావేశం నిర్వహించారు. 201 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలకు గంట ముందుగానే చేరుకోవాలన్నారు. డిపార్ట్‌మెంటల్‌ అధికారి బి.మోహన్‌ , ఇన్విజిలేటర్స్‌ వంగ తిరుపతి, కట్కూరి ముఖేష్‌, కోరెపు శ్రీనివాస్‌, బానోతు రాజు, ములుకుంట్ల శ్రీనివాస్‌, కైర లింగయ్య, మధుసూదన్‌, చంద్రకళ, స్వరాజ్యలక్ష్మి, హరిష్మా తదితరులు పాల్గొన్నారు.

కుట్రపూరితంగానే రాహుల్‌ గాంధీపై అనర్హత వేటు



బోయినపల్లిలో మాట్లాడుతున్న షేక్‌ గౌస్‌



సమావేశంలో మాట్లాడుతున్న కూస రవీందర్‌

కుట్రపూరితంగానే రాహుల్‌గాంధీ పార్లమెంట్‌ సభ్యత్వం రద్దు చేశారని కాంగ్రెస్‌ నాయకులు ఆరోపించారు. సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లో శనివారం మాట్లాడారు. సభ్యత్వం రద్దు అనైతిక చర్య అని కాంగ్రెస్‌కు వస్తున్న ఆదరణను చూసే ఓర్వలేకే కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అనర్హత వేటు వేసిందని మండిపడ్డారు. బీజేపీ ప్రభుత్వం దురహంకారపాలన కొనసాగిస్తోందన్నారు. రాహుల్‌ గాంధీకి అండగా నిలవాలని వారు పిలుపునిచ్చారు.

– సాక్షి నెట్‌వర్క్‌

నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): జడ్పీ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న మోడ్రన్‌ పాఠశాల భవన నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని గివ్‌ ఇండియా తెలంగాణ పౌండేషన్‌ చైర్మన్‌ కొండూరి సాకేత్‌రావు అన్నారు. పనులను శనివారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భవన నిర్మాణానికి గివ్‌ సహకారంతో రూ.7.5కోట్లు మంజూరు చేశారు. జూన్‌ 12 లోపు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, మంత్రి కేటీఆర్‌ చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఎస్‌ఎంసీ చైర్మన్‌ ఒగ్గు బాల్‌రాజ్‌ యాదవ్‌, వార్డుసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ ఆవిష్కరణ

ముస్తాబాద్‌: తెలుగు వారి సంస్కృతీ సంప్రదాయాలను భవిష్యత్‌ తరాలకు అందించాలని జెడ్పీటీసీ సభ్యుడు గుండంనర్సయ్య అన్నారు. మండలం ఆవునూర్‌లో తెలంగాణ బీడీ కార్మిక టేకేదార్ల సంఘం అధ్యక్షుడు బద్దెపూరి శ్రీనివాస్‌ రూపొందించిన శోభకృత్‌ నామ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. సర్పంచ్‌ బద్ది కల్యాణి, బద్దెపూరి శ్రీనివాస్‌, ఎంపీటీసీ లలిత, ఉపసర్పంచ్‌ నీరజ, ప్యాక్స్‌ డైరెక్టర్‌ సతీశ్‌ చందర్‌, వేణు, జక్కుల నర్సయ్య, భాను, విజయ, హన్‌మాన్‌ మాలధారులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి



ప్రొసీడింగ్‌ కాపీలను అందిస్తున్న నాయికులు

ఎల్లారెడ్డిపేట: గ్రామీణ ప్రాంత మహిళలు వడ్డీలేని రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని సర్పంచ్‌ మందాటి సుజాత అన్నారు. మండలంలోని రాగట్లపల్లిలో వడ్డీలేని రుణాల ప్రొసీడింగ్‌ కాపీలను శనివారం అందజేశారు. గ్రామంలోని 10 మహిళా సంఘాలకు రూ.1.42లక్షలు మంజూరయ్యాయన్నారు. సీసీ రమణ, మహిళా సంఘం అధ్యక్షురాలు, సీఏలు, కార్యదర్శి, నాయకులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

వార్షికోత్సవం

తంగళ్లపల్లి: మండలంలోని లక్ష్మీపూర్‌ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. వివిధ క్రీడల్లో ప్రతిభచూపిన విద్యార్థులకు నల్లగొండ భాస్కర్‌ గౌడ్‌ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. సర్పంచ్‌ మిట్టపల్లి పద్మ, మాజీ సర్పంచ్‌ అర్కుటి మహేశ్‌, పంచాయతీ కార్యదర్శి కిష్టయ్య, హెచ్‌ఎం బాల్‌రెడ్డి, రాజేశ్వరి, శ్రావణి, మౌనిక, ఎస్‌ఎంసీ చైర్మన్‌ ప్రవీణ్‌, అజయ్‌గౌడ్‌ పాల్గొన్నారు.

భవన నిర్మాణానికి భూమిపూజ

ఇల్లంతకుంట : మండలంలోని పెద్దలింగాపూర్‌లో నూతన గ్రామపంచాయతీ నిర్మాణానికి సర్పంచ్‌ గొడిసెల జితేందర్‌ గౌడ్‌ శనివారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ జీర్ణోద్ధరణకు ముందుకురావాలి

ముస్తాబాద్‌: ముస్తాబాద్‌లోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ జీర్ణోద్ధరణకు ప్రజలంతా ముందుకు రావాలని సర్పంచ్‌ గాండ్ల సుమతి కోరారు. ఏళ్ల చరిత్ర కలిగిన ఆలయాన్ని పునర్‌ నిర్మించేందుకు మంత్రి కేటీఆర్‌ సహకారం తీసుకుంటామని, దేవాదయ, ధర్మదాయ శాఖ ద్వారా నిధులు సమకూర్చుకోవాలన్నారు. రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్‌రావు రూ.5లక్షల విరాళం ప్రకటించారన్నారు. ఉపసర్పంచ్‌ వేముల రవీందర్‌ గౌడ్‌, ఆలయ అర్చకులు హరీశ్‌ శర్మ, ఎంపీటీసీ శ్రీనివాస్‌, మాజీ సర్పంచ్‌ ఓరగంటి తిరుపతి, నర్సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లగొల్లపల్లి ముదిరాజ్‌ సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బొయిని నారాయణ, ఉపాధ్యక్షుడిగా దాసరి నాగరాజు, కార్యదర్శిగా బోయిని మహదేవ్‌, కోశాధికారిగా దాసరి సంతోష్‌, ముఖ్య సలహాదారులుగా బాలు, గణేశ్‌, సురేశ్‌, ఎల్లయ్య, సలహాదారులు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని సత్కరించారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

- జెడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ
- పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ



మాట్లాడుతున్న జెడ్పీటీసీ విజయ



పరీక్షా సామగ్రిని అందజేస్తున్న కౌన్సిలర్‌

గంభీరావుపేట : పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని జెడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ అన్నారు. మండలంలోని గోరింటాల, దమ్మన్నపేట జెడ్పీ ఉన్నత పాఠశాల, మోడల్‌ స్కూల్‌లో గిఫ్ట్‌ ఏ స్మైల్‌ కార్యక్రమంలో భాగంగా పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్‌, పెన్నులు పంపిణీ చేశారు. కొత్తపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎంపీపీ వంగ కరుణ చేతుల మీదుగా పరీక్ష సామగ్రిని విద్యార్థులకు అందించారు.

ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి..

ముస్తాబాద్‌: విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని బీఆర్‌ఎస్వీ మండల శాఖ అధ్యక్షుడు మహ్మద్‌ నవాజ్‌ అన్నారు. ముస్తాబాద్‌ జెడ్పీ ఉన్నత బాలికల పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రిని అందజేశారు. బీఆర్‌ఎస్వీ పట్టణాధ్యక్షుడు నర్సింహారెడ్డి, కంచం నర్సింలు, చిలివేరి ప్రశాంత్‌ తరులున్నారు.

ఎల్లారెడ్డిపేట: గిఫ్ట్‌ ఏ స్మైల్‌లో భాగంగా ఎల్లారెడ్డిపేటలో జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు, ఎంపీపీ పిల్లి రేణుక పరీక్ష ప్యాడ్‌లు,పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సెస్‌ డైరెక్టర్‌ వరుస కృష్ణహరి, సింగిల్‌విండో చైర్మన్‌ గుండారం కృష్ణారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మండెపల్లి ప్రభుత్వ పాఠశాలలో..

తంగళ్లపల్లి: మండెపల్లి ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు సర్పంచ్‌ గనప శివజ్యోతి ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు.

పెద్దూరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు..

సిరిసిల్లఅర్బన్‌ : సిరిసిల్ల మున్సిపల్‌ పరిధి పెద్దూరు ప్రభుత్వ పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రిని కౌన్సిలర్‌ లింగంపల్లి సత్యనారాయణ అందజేశారు. విద్యాకమిటీ చైర్మన్‌ తమ్మటి జీవన్‌, ప్రధానోపాధ్యాయుడు రవీందర్‌, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

వీర్నపల్లి: మండల కేంద్రంలోని జెడ్పీహెచెస్‌, కేజీబీవీ, మోడల్‌ స్కూళ్లలో గివ్‌ తెలంగాణ ఫౌండేషన్‌ చైర్మన్‌ కొండూరి సాంకేత్‌ రావు గిఫ్ట్‌ ఏ స్మైల్‌ కింద విదార్థులకు పరీక్ష ప్యాడ్స్‌, పెన్నులు అందజేశారు. ఎంపీపీ భూల, జడ్పీటీసీ కళావతి, సర్పంచ్‌ పాటి దినాకర్‌, ఉప సర్పంచ్‌ రవి, బీఆర్‌ఎస్‌ నాయకులు పాల్గొన్నారు.

మల్యాలలో..

చందుర్తి : మల్యాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో పది తరగతి పరీక్ష సామగ్రిని గ్రామానికి చెందిన వివేకానంద సేవా సమితి యూత్‌ సభ్యులు పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

ముస్తాబాద్‌: ముస్తాబాద్‌లో బీజేపీ మండల అధ్యక్షుడు కస్తూరి కార్తీక్‌రెడ్డి, పెంజర్ల కల్యాణ్‌ల అరెస్టును నిరసిస్తూ ఆ పార్టీ నాయకులు ప్రభుత్వ దిష్టిబొమ్మను శనివారం దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్‌ చిత్రపటానికి తంబాకు, గుట్కాలతో దండలు వేసిన బీఆర్‌ఎస్‌ నాయకుల చర్యలకు ప్రతి చర్యగా ముస్తాబాద్‌లో నిరసన తెలిపామన్నారు. బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి కోల కృష్ణ, నరేశ్‌, జిల్లెల్ల మల్లేశం, కేసుగాని తిరుపతి, కుడుకల జనార్ధన్‌, సుధాకర్‌ రెడ్డి, మీస శంకర్‌, సత్తయ్య, సత్యం, మహేశ్‌, కిట్టు, ఉపేంద్ర తదితరులు ఉన్నారు.

రాబోయే ఎన్నికల్లో బీజేపీదే విజయం

ముస్తాబాద్‌: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని నిషేధిత గుట్కాలు, తంబాకు పొట్లాలతో అవమానించిన అధికార బీఆర్‌ఎస్‌ పార్టీ నాయకులపై పోలీసులు ఎందుకు కేసులు నమోదు చేయడం లేదని సింగిల్‌ విండో మాజీ చైర్మన్‌, బీజేపీ నాయకుడు కనమేని చక్రధర్‌ రెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు.. పోలీసులు ఎన్ని అక్రమ కేసులు పెట్టినా రాబోయే ఎన్నికల్లో బీజేపీ విజయం ఖాయమన్నారు. అరెస్టు చేసిన బీజేపీ నాయకులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్‌ చేశారు.

శోభాయాత్ర

కోనరావుపేట: మామిడిపల్లిలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో స్వామివారి శోభాయాత్ర నిర్వహించారు. ఉత్సవ మూర్తులతో శోభాయాత్ర నిర్వహించారు. సర్పంచ్‌ కొక్కుల భారత, ఉపసర్పంచ్‌ రాంరెడ్డి, నర్సయ్య, అర్చకులు తిరునహరి కృష్ణస్వామి, లక్ష్మణ స్వామి పాల్గొన్నారు.